క్లుప్తంగా

ముగిసిన బ్రహ్మోత్సవాలు

ఇల్లందకుంట : అపర భద్రాదిగా పేరొందిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల్లో చివరిరోజైన ఆదివారం రాత్రి సీతారామ లక్ష్మణ సమేత ఏకాంత సేవతో ఉత్సవాలను ఆలయ ఈవో కందుల సుధాకర్ ఆధ్వర్యంలో వైభవంగా ముగించారు. అంతకు ముందు అర్చకులు రామాచార్యులు, వంశీధర్ ఆచార్యుల వేదమంత్రోచ్చరణలు, మేళతాలాల నడుమ పల్లకీలో స్వామివారిని ఆలయం చుట్టూ ఊరేగించారు. అనంతరం ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. చివరి రోజు ఆలయానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

ఆలయ కమిటీ ఎన్నిక

రామడుగు : మండల కేంద్రంలోని నూతనంగా నిర్మిస్తున్న రామాలయ నిర్మాణ కమిటీ అధ్యక్షుడిగా గోపాల్‌రావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి తిరుపతిని కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా పూరెల్ల శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా జెట్టుపల్లి వీరయ్య, కదారి వీరయ్య, మామిడి నర్సయ్య, కనపర్తి కుమారస్వామి, బొడ్ల శ్రీధర్, కార్యదర్శులుగా మానుపాటి సంపత్‌కుమార్, సుంకె ఆశాలు, కోశాధికారిగా అనుపురం పర్శారాంతో పాటు పలువురిని ఎన్నుకున్నారు.

విజయవంతం చేయాలి

హుజూరాబాద్ : పట్టణంలో ఈ నెల 11న మహాత్మా జ్యోతిరావు పూలే జయంత్యుత్సవాన్ని ప్రజలు విజయవంతం చేయాలని జయంతోత్సవ కమిటీ సభ్యులు కోరారు. ఆదివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో కమిటీ సన్నాహక సమావేశం జరిగింది. కార్యక్రమంలో కమిటీ గౌరవ అధ్యక్షుడు ఖలీద్ హుస్సేన్, అధ్యక్షుడు బుర్ర కుమార్, ప్రధాన కార్యదర్శి ఉప్పు శ్రీనివాస్, విగ్రహ ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షుడు కొలిపాక సమ్మన్న ముదిరాజ్, కోశాధికారి ఎర్రబోజ్జు నారాయణ, ఉపాధ్యక్షులు సాదుల లక్ష్మీనారాయణ, తాళ్లపల్లి అమరేందర్ గౌడ్, చంద్రశేఖర్, ఎగ్లోజు ప్రసాద్, వోడ్నాల విజయ్, ఆడెపు సురేందర్, సహాయ కార్యదర్శి ఎనురి అశోక్, దండవేణి కొండల్ ముదిరాజ్. సొల్లు శంకర్, కార్యవర్గ సభ్యులు, ప్రచార కార్యదర్శి తులసి లక్ష్మణమూర్తి, విజయ్, వెంకన్న తదితరులున్నారు.

సంకటహర చతుర్థి వేడుకలు

గన్నేరువరం : మండలంలోని పారువెల్లలోని శ్రీ లక్ష్మీగణపతి ఆలయంలో ఆదివారం సంకటహర చతుర్థి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మూలమూర్తికి అభిషేకం, హోమం, విష్ణు సహస్రనామాలు, లక్ష్మీ అష్టోత్తరాలు, ఉత్సవమూర్తికి అభిషేకం నిర్వహించారు. అనంతనం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

నుస్తులాపూర్‌లో ఇఫ్తార్‌విందు

తిమ్మాపూర్: మండలంలోని నుస్తులాపూర్‌లో సామాజికవేత్త బుధారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం ఇఫ్తార్ విందు నిర్వహించారు. ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ పండుగను అందరూ ఐక్యంగా జరుపుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సత్తార్, సయ్యద్ హుస్సేన్, షఫీ యుద్దీన్, జానీ, నిసార్, యూనస్, ఖాసిం, నేహాల్, నరసింహారెడ్డి, కొండల్ రావు, నర్సయ్య యాదవ్ , సంపత్, వెంకట్ రెడ్డి లక్ష్మా రెడ్డి, అంజి రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నిధుల మంజూరుకు కృషి

వీణవంక: మండలంలోని లస్మక్కపల్లి గ్రామ చర్చిలో ఎమ్మెల్సీ, విప్ పాడి కౌశిక్‌రెడ్డి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈస్టర్ డే వేడుకల సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ పాల్గొనగా పాస్టర్లు సన్మానించారు. చర్చి అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని క్రైస్తవులు కోరగా స్పందించిన ఆయన నిధులు మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వైస్ ఎంపీపీ రాయిశెట్టి లత, ఎంపీటీసీ జడల పద్మలత, ఉపసర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, పాస్టర్ ఆనంద్, దూడపాక రవి, దాసారపు శ్యాం, తదితరులు ఉన్నారు.

సన్మానం

చొప్పదండి: పట్టణానికి చెందిన మరిమడ్ల మల్లేశం ఆర్మీలో ఇరువై ఏళ్లపాటు సేవలందించి ఉద్యోగ విరమణ పొందిరాగా 1998–99 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి స్నేహితులు ఆదివారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో శ్రీకాంత్, జి శ్రీనివాస్, రాము, వెంకటేస్వామి, వై.శ్రీనివాస్, సురేశ్, మహేందర్, ఎం. శ్రీనివాస్, ఎస్ శ్రీనివాస్ మల్లేశ్, చందు, అంజయ్య, రాజు, సాయిబాబు, తదితరులు పాల్గొన్నారు.

పచ్చని చెట్లపై గొడ్డలి వేటు

- రోడ్లకిరువైపులా నరికివేస్తున్న విద్యుత్ సిబ్బంది
- ఏటా ఇదే తంతు..
- పట్టించుకోని అధికారులు



సైదాపూర్-ములంగూర్ ప్రధాన రహదారికిరువైపులా చెట్లను నరికివేస్తున్న విద్యుత్ సిబ్బంది

సైదాపూర్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా హరితహారం కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో భాగంగా ఖాళీ స్థలాలు, పొలం గట్లు, రోడ్లకిరువైపులా మొక్కలు నాటుతున్నారు. రోడ్లకు ఇరువైపులా పెరిగిన చెట్లను విద్యుత్ సిబ్బంది నరికివేస్తున్నారు. మొక్కలు నాటామా అంటే నాటామని లక్షల్లో లెక్కలు చూపుతూ అధికారులు చేతులు దులుపుకుంటున్నారు. ఉపాధి కూలీలతో ప్రధాన రోడ్ల కిరువైపులా మొక్కలకు రక్షణ చర్యలు చేపడుతున్నారు. విద్యుత్ లైన్‌కింద ఉన్నాయని రోడ్డు పొడవునా ఏపుగా పెరిగిన వృక్షాలను విద్యుత్ సిబ్బంది నరికేస్తున్నారు. మండలకేంద్రమైన సైదాపూర్- ములంగూర్ ప్రధాన రహదారికి ఇరువైపులా విద్యుత్ లైన్‌కింద ఉన్నాయని పచ్చని వృక్షాలను సిబ్బంది నరికేశారు. ఇక్కడ విద్యుత్ లైన్ ఉందని అధికారులకు తెలుసు. మొక్కలు నాటిన తర్వాత విద్యుత్ సిబ్బంది నరికేస్తున్నారని తెలిసినా ఆరేళ్ల నుంచి మొక్కలు నాటుతూనే ఉన్నారు. మొక్కలు నాటడమెందుకు.. పెరిగాక నరికివేయడం ఎందుకని గ్రామస్తులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. నరికివేసిన చెట్ల పక్కనే ఈ ఏడాది కూడా హరితహారంలో భాగంగా నాటిన మొక్కలు పెరుగుతున్నాయి. వచ్చే ఏడాది కూడా పెరుగుతున్న మొక్కలకు గొడ్డలి వేటు తప్పదని గ్రామస్తులు వాపోతున్నారు. మండలంలోని పలు గ్రామాల రోడ్లకిరువైపులా చెట్లను నరికివేస్తున్నా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



విద్యుత్ లైన్ కింద నరికివేసిన చెట్లు

ఆర్థిక సాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న మామిడి అంజయ్య



ఆర్థికసాయం అందిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ మల్లారెడ్డి

చొప్పదండి: మండలంలోని భూపాలపట్నం గ్రామానికి చెందిన నాంపల్లి అంజయ్య అనే రైతు ఇటీవల మృతిచెందగా చొప్పదండి పీఏసీఎస్ తరుపున ఆదివారం రూ. 10వేలను ఆర్థికసాయం అందించారు. ఇక్కడ ఉపాధ్యక్షుడు ముద్దం మహేశ్ గౌడ్, డైరెక్టర్ నాంపల్లి మల్లయ్య, సీఈవో కళ్లెం తిరుపతి రెడ్డి, ఏలేటి తిరుపతి రెడ్డి, మునిగాల చందు, బైరగోని కిట్టగౌడ్, నాంపల్లి శ్రీనివాస్, శనిగరం నాగయ్య, ఏలేటి రవీందర్ రెడ్డి, నాంపల్లి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

నవాబుపేట్‌లో..

చిగురుమామిడి: మండలంలోని నవాబుపేట్‌కు చెందిన రైతు సమన్వయసమితి మండల సభ్యురాలు పిల్లి రాజవ్వ అనారోగ్యంతో ఆదివారం మృతిచెందింది. హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ అంత్యక్రియల నిమిత్తం రూ.10 వేలను ఆర్థిక సాయాన్ని పంపించగా బీఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షుడు మామిడి అంజయ్య మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయాన్ని అందజేశారు. సర్పంచ్ సుద్దాల ప్రవీణ్‌కుమార్, మండల కో ఆప్షన్ సభ్యుడు మక్బూల్ పాషా, బీసీ సెల్ మండలశాఖ అధ్యక్షుడు అనుమాండ్ల సత్యనారాయణ, నాయకులు పిల్లి వేణు, దోనపాటి కృష్టారెడ్డి, తదితరులున్నారు.

మాదాపూర్‌లో..

గన్నేరువరం : మండలంలోని మాదాపూర్‌కు చెందిన అజయ్, సంధ్య అనే అనాథలకు పలువురు ఆర్థికసాయం అందజేశారు. కరీంనగర్‌లోని రేకుర్తికి చెందిన, జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని రెవెన్యూ కార్యాలయంలో ఆర్ఐగా విధులు నిర్వహిస్తున్న రాజేశ్వరి, కరీంనగర్‌లోని ఆర్టీసీ వర్క్‌షాపులోని మెకానిక్‌గా పనిచేస్తున్న కిషన్ ఆదివారం వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా 50కిలోల బియ్యం, రూ.2,500, కార్పొరేటర్ ఏదుళ్ల రాజశేఖర్ రూ.వెయ్యి ఆర్థికసాయంగా అందజేశారు. ఇక్కడ గ్రామస్తులు బండి తిరుపతి, మార్గం మల్లేశం, తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

మానకొండూర్ : వైఎస్సార్‌టీపీ అధినేత్రి షర్మిల ఆదేశాల మేరకు ఆదివారం టీ–సేవ్ కార్యక్రమంలో మూడవరోజు ప్రభుత్వ దిష్టిబొమ్మను మానకొండూరు బస్టాండ్ కూడలిలో దహనం చేశారు. నియోజకవర్గ ఇన్‌చార్జి దుబ్బ నీరజ మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉద్యోగాలు భర్తీ చేయాలని, నిరుద్యోగ భృతి చెల్లించాలని డిమాండ్ చేశారు. పేపర్ లీకేజ్‌పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలన్నారు. కార్యక్రమంలో పొరల సంపత్, పుల్లెల రామ్‌రెడ్డి, శ్రావణ్, శేఖర్, రాజు, నారాయణ, బాపిరెడ్డి, పద్మ, లక్ష్మి, జింక అనూష, స్రవంతి, భాగ్యలక్ష్మి, అంజయ్య, రాజేశ్, కొమురయ్య, అనిల్ పాల్గొన్నారు.

నియామకం



శ్రీనివాస్‌కు నియామకపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే

రామడుగు : మండలంలోని గోపాల్‌రావుపేటకు చెందిన పైండ్ల శ్రీనివాస్‌ను చొప్పదండి నియోజకవర్గ బీఆర్ఎస్‌వై (భారత రాష్ట్ర సమితి యూత్ విభాగం) ప్రధాన కార్యదర్శిగా నియామిస్తూ ఆదివారం ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఉత్తర్వులు జారీచేశారు. కాగా నియామకం పత్రాన్ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు.

దాహార్తి తీర్చేందుకే చలివేంద్రాలు



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏఎస్సై గౌస్

రామడుగు: మండలంలోని దేశరాజ్‌పల్లి గ్రామ బస్టాండ్ వద్ద ఆదివారం మహ్మద్ యూత్ వెల్ఫేర్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఏఎస్సై గౌస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. జాతీయ యువజన అవార్డు గ్రహీత రేండ్ల కళింగశేఖర్, అలువాల విష్ణు, మండల యువజన సంఘాల సమితి అధ్యక్షుడు గజ్జెల అశోక్, మహ్మద్ యూత్ అసోషియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బషీరొద్దీన్, షారుక్ ఖాన్, ఉపాధ్యక్షులు అబ్దుల్‌పాషా, గఫూర్, చాంద్‌పాషా పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

హుజూరాబాద్ : పట్టణంలోని అంబేద్కర్ చౌక్ సమీపంలో ఆదివారం మాల మహానాడు ఉపకులాల ఆత్మీయ సమ్మేళనానికి సంబంధించిన పోస్టర్‌ను ఆదివారం మాల మహానాడు మండల కమిటీ బాధ్యులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు నీరటి రమేశ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య, శంకరపట్నం మండలాధ్యక్షుడు కత్తెర మల్ల కృష్ణస్వామి, సొల్లు బాబు, కత్తెరమల్ల సదానందం, నర్సింగం, స్వామి, తదితరులున్నారు.

12న మాల ఉపకులాల ఆత్మగౌరవ సమ్మేళనం

శంకరపట్నం : ఈనెల12న మండల కేంద్రంలో మాలల ఉపకులాల ఆత్మగౌరవ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మాలమహానాడు మండల అధ్యక్షుడు కత్తరమల్ల కిష్టస్వామి తెలిపారు. అనంతరం కరపత్రాలను నాయకులు ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య, జిల్లా కన్వీనర్ శంకర్, వీరస్వామి, సదానందం,ప్రభాకర్, కొరిమి నర్సింహస్వామి,భూమయ్య పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యూఐ ఆవిర్భావ వేడుకలు



కేక్ కట్ చేస్తున్న నాయకులు

గన్నేరువరం: ఎన్ఎస్‌యూఐ ఆవిర్భావ వేడుకలు ఆదివారం మండలకేంద్రంలో జిల్లా కార్యదర్శి దేశరాజ్ అనిల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పేద విద్యార్థుల కోసం ఉన్నత విద్య అందించేందుకు ఎన్ఎస్‌యూఐ పోరాడుతుందన్నారు. ఎన్ఎస్‌యూఐ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ రాపోలు అనిల్, మండల అధ్యక్షుడు లింగంపల్లి శ్రీకాంత్, బీసీ, ఎస్సీసెల్ మండల అధ్యక్షులు రవీందర్, అనిల్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి మహేశ్, అనిల్‌కుమార్, మల్లికార్జున్, అజయ్‌కుమార్, హరీశ్, నవీన్, రాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నిరుపేద విద్యార్థినికి ఆర్థికసాయం

చొప్పదండి : మండలంలోని ఆర్నకొండకు చెందిన నిరుపేద విద్యార్థిని మ్యాకల ప్రవళికకు చొప్పదండికి చెందిన విద్యా ఫౌండేషన్ సభ్యులు ఆదివారం రూ.35,502లను ఆర్థికసాయంగా అందించారు. ప్రవళిక తల్లిదండ్రులు మృతిచెందగా వృద్ధ దంపతులైన నానమ్మ, తాత వద్ద ఉంటోంది. బీ ఫార్మసీలో సీటురాగా హాస్టల్‌లో డబ్బు చెల్లించలేని స్థితిలో ఉండటంతో చొప్పదండిలోని విద్యా ఫౌండేషన్ చైర్మన్ పచ్చునూరి తిరుపతిని సంప్రదించారు. ఫౌండేషన్ ద్వారా రూ. 35,502లు సేకరించి ఆదివారం సభ్యుల సమక్షంలో అందించారు. మచ్చ రమేశ్, రామకృష్ణ, రాజేశ్ పవార్, పైడ మహేశ్, కటుకం నారాయణ, తాటిపెల్లి శివ, మహేషుని మల్లేశం, సామల వెంకటేశ్, పాల్గొన్నారు.

ఘనంగా పోచమ్మ బోనాలు



బోనాలతో తరలివెళ్తున్న మహిళలు

శంకరపట్నం: మండలంలోని అంబాల్‌పూర్‌లో ఆదివారం పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. మహిళలు పోచమ్మ బోనాలతో డప్పుచప్పుళ్ల మధ్య ఆలయానికి తరలివెళ్లారు. చల్లంగ చూడు పోచమ్మ తల్లి అంటూ నైవేద్యం సమర్పించారు.

చొప్పదండిలో..

చొప్పదండి: పట్టణంలోని రజక సంఘం ఆధ్వర్యంలో మడేలయ్య పట్నాలు గురువారం ప్రారంభమయ్యాయి. ఆదివారం పట్టణంలోని రజక సంఘం మహిళలు పోచమ్మ బోనాలను నిర్వహించారు. బోణాలతో బైండ్ల పూజారులు, డప్పు చప్పుల్లతో ర్యాలీగా తరలివెళ్లి పోచమ్మ ఆలయంలో మొక్కులు చెల్లించారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

‘కెప్టెన్’కు తీర్థ ప్రసాదాలు అందజేత



లక్ష్మీకాంతారావును సన్మానిస్తున్న నాయకులు

హుజూరాబాద్ : పట్టణంలోని క్లబ్ కార్యాలయంలో ఆదివారం హుజూరాబాద్ క్లబ్ అధ్యక్షుడు, మాజీ రాజ్యసభ సభ్యుడు లక్ష్మీ కాంతారావుకు టీటీడీ మాజీ అనుసంధాన అధికారి దొంత రమేశ్ తిరుమల తిరుపతి దేవస్థాన తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం శాలువాలతో ఆయనను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, తొగరు విద్యాసాగర్, కొండ గణేశ్, సంపంగి రాజేందర్, తిరుపతి, నంద మల్లబాబు తదితరులున్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న కర్ర శ్రీహరి

చిగురుమామిడి: మండలంలోని సుందరగిరిలో ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన శనిగరం ఆంజనేయులు కుటుంబాన్ని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి పరామర్శించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామన్నారు. కాశబోయిన రాజయ్య, గందె సాయమ్మ ఇటీవలే మృతిచెందగా బాధిత కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట సింగిల్‌విండో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, ఎంపీటీసీ మెడబోయిన తిరుపతి, జిల్లా నాయకులు రామోజు కృష్ణమాచారి, ఆలయ కమిటీ చైర్మన్ తాల్లపల్లి సంపత్‌కుమార్, కొమ్ము కొంరయ్య, నాంపల్లి కొంరయ్య, కాశవేని నర్సయ్య, లతో పాటు పలువురు ఉన్నారు.

ఘన నివాళి



ముద్దసాని చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

శంకరపట్నం: మాజీ మంత్రి ముద్దసాని దామోదర్ రెడ్డి వర్ధంతిని మండలంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి అభిమానులు పూలమాల వేసి నివాళులర్పించారు. మండల అధ్యక్షుడు ఆరీఫ్, మధుకర్, సాభీర్, వీరమల్లు, తిరుపతి, చందు, బుచ్చయ్య, శ్రీనివాస్, మొండయ్య, బాబు, రాజయ్యలు పాల్గొన్నారు.

మామిడాలపల్లిలో..

వీణవంక: మాజీ మంత్రి, దివంగతనేత ముద్దసాని దామోదర్‌రెడ్డి వర్ధంతిని మామిడాలపల్లిలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గంగాడి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చిన్నతనంలోనే ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేశారన్నారు. ఆయన వెంట నాయకులు పంజాల సతీశ్‌గౌడ్, పలువురు ఉన్నారు.

మండలకేంద్రంలో..

ఇల్లందకుంట: మండలకేంద్రంలోని తాహసీల్దార్ కార్యాలయం ఎదుట అఖిలపక్షం ఆధ్వర్యంలో మాజీ మంత్రి ముద్దసాని దామోదర్‌రెడ్డి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా అతని చిత్రపటానికి పూలమావేసి నివాళులర్పించారు. జమ్మికుంట మాజీ మార్కెట్ చైర్మన్ పోల్నేని సత్యనారాయణరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ పోడేటి రామస్వామి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కందాలకొండరెడ్డి, సర్పంచులు దిలీప్‌రెడ్డి, సరిగొమ్ముల సదానందం, పుట్ట రాజు, నాయకులు రమణాకర్ రెడ్డి, పోడేటి వేణు, మారపెల్లి ప్రశాంత్, శ్రీకాంత్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

వర్తక సంఘం అధ్యక్షుడిగా మహేశ్



శుభాకాంక్షలు తెలుపుతున్న వైశ్య కులస్తులు, నాయకులు

జమ్మికుంట: పట్టణ వర్తక సంఘం అధ్యక్షుడిగా అయిత మహేశ్ గెలుపొందారు. వర్తక సంఘంలో 89 మందికి ఓట్లు ఉండగా 81 ఓట్లు పోలయ్యాయి. అధ్యక్ష పదవి బరిలో అయిత మహేశ్, కోండ్ల పాపయ్య పోటీలో ఉండగా అయిత మహేశ్‌కు 42 ఓట్లు, కోండ్ల పాపయ్యకు 38 ఓట్లురాగా ఒక ఓటు చెల్లకుండాపోయింది. ఎన్నికల నిర్వాహకులు అయిత మహేశ్ గెలుపొందినట్లు ప్రకటించారు. అంతకుముందు ప్రధాన కార్యదర్శిగా రావికంటి రాజు, కోశాధికారిగా గంగిశెట్టి శివకుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మహేశ్ మాట్లాడుతూ వర్తక సంఘం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో వర్తక సంఘం సంఘం సభ్యులు, వర్తక వాణిజ్య, వ్యాపార, అర్యవైశ్య మహాసభ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బల్మూరి వెంకట్ చిత్రపటానికి క్షీరాభిషేకం

ఇల్లందకుంట : మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆదివారం ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ చిత్రపటానికి కాంగ్రెస్ శ్రేణులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ హిందీ పేపర్ లీకేజీ విషయంలో పదో తరగతి విద్యార్థి హరీశ్‌యాదవ్‌ను డిబార్ చేసిన ఘటనలో హైకోర్టులో హౌస్ పిటిషన్ వేసి విద్యార్థి పరీక్షలు యథావిధిగా రాసేందుకు సహకరించిన వెంకట్‌కు అభినందనలు తెలిపారు. నాయకులు ఇంగిలే రామారావు, వంగ రామకృష్ణ, ఎండీ సలీం, కనుమల్ల సంపత్, గంగారపు మహేశ్, ఉప్పుల శ్రీనివాస్‌రెడ్డి, అరెల్లి మహేశ్,రాము, పరమేశ్, వంశీ, సాయికుమార్, సందీప్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఈస్టర్ డే

హుజూరాబాద్ : పట్టణంలోని సీఎస్ఐ చర్చిలో ఈస్టర్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకలకు జిల్లా కేంద్రానికి చెందిన బిషప్ తండ్రి రైట్ రూబెన్ మార్క్ చంటి హజరయ్యారు. క్రైస్తవ సోదరులు తదితరులున్నారు.

హుజూరాబాద్‌రూరల్ : మండలంలోని రంగాపూర్‌లోని కల్వరి టెంపుల్‌లో ఈస్టర్ డే వేడుకలు నిర్వహించారు. చర్చి ఫాదర్ డాక్టర్ నెల్సన్‌తో కలిసి ఎన్. ప్రవీణ్‌పాల్ బిందు దంపతులు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా చర్చి పాదర్ ఈస్టర్ డే ప్రాముఖ్యత గురించి, దైవ సందేశం వినిపించారు. అనంతరం పలువురికి దుస్తులను పంపిణీ చేశారు.



కేక్ కట్ చేస్తున్న చర్చి ఫాదర్ నెల్సన్, ప్రవీణ్‌పాల్ దంపతులు

రామడుగు: రామడుగు బెరాకా ప్రార్థన మందిరం, కోరటపల్లి సీఎస్ఐ వెస్లీ చర్చిలో ఈస్టర్ డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ దర్శన్ రావు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



దైవ సందేశం ఇస్తున్న రూబెన్ మార్క్ చంటి

చిగురుమామిడి: మండలకేంద్రంలోని ఏసుక్రీస్తు మందిరంలో జరిగిన ఈస్టర్ డే వేడుకల్లో జెడ్పీటీసీ గీకురు రవీందర్ పాల్గొన్నారు. అనంతరం క్రైస్తవులకు మిఠాయిలు పంచిపెట్టారు. పాస్టర్లు ప్రభుదాస్, నిరీక్షణ, బి.అంజయ్య, క్రైస్తవ సంఘ సభ్యులు పాల్గొన్నారు.



చిన్నారులకు మిఠాయిలు పంచిపెడుతున్న జెడ్పీటీసీ